క్లుప్తంగా

అభివృద్ధి పనులకు భూమిపూజ



సిరిసిల్లటౌన్: పట్టణంలోని అన్నివార్డుల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. మంగళవారం 23వ వార్డులో సీసీ, డ్రెయిన్, కల్వర్టుల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి మాట్లాడారు. మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు రాపల్లి అరుణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ, ఏ.ఈ నరసింహస్వామి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్యులు

తంగళ్లపల్లి: కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నేరెళ్లలో యాదవ సంఘం సభ్యులకు మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 120 మందికి వివిధ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు గుర్రం కిరణ్, యాదవ సంఘం అధ్యక్షుడు నారాయణ, మల్లేశం, మార్కెటింగ్ మేనేజర్ కరుణాకర్, శ్రీకాంత్, లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్‌బీఎస్ కే వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పరీక్షలు చేశారు. విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శరత్‌కుమార్, వైద్యులు లహరిక, పావని, విద్యార్థులు తదితరులున్నారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక



మాట్లాడుతున్న నారాయణ

వీర్నపల్లి: మండలకేంద్రంలోని రైతు వేదికలో గంభీరావుపేట సబ్ డివిజన్ పరిధిలో ఉన్న గంభీరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల్లోని విద్యుత్ వినియోదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని వీర్నపల్లి మండల సెస్ డైరెక్టర్ మల్లేశం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీజీఆర్‌ఎఫ్ చైర్‌పర్సన్ నారాయణ మాట్లాడుతూ.. పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. విద్యుత్ వినియోగదారులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని సెస్ అధికారులు సూచించారు. మేనేజర్ రామకృష్ణ, మెంబర్ కిషన్, సెస్ డీఈ, సెస్‌ఏఈలు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వేములవాడ: పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌కు చెందిన గాజుల గణేశ్– సౌమ్య దంపతులకు ఇద్దరు కవలలు (ఆడపిల్లలు) ఉన్నారు. చిన్నారుల ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ ఉందని వైద్యులు తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో మై వేములవాడ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రూ.18 వేలు ఆర్థిసాయంగా గణేశ్‌కు అందించారు. దాతలు స్పందించి గూగుల్ పే/ఫోన్ పే నం. 89855 88060 ద్వారా ఆర్థికసాయం అందించాలని ట్రస్టు నిర్వాహకుడు మధు మహేశ్ తెలిపారు. ఇక్కడ ట్రస్టు సభ్యులు వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫిక్, పొలాస రాజేందర్, నక్క వేణు, నంది సాయికుమార్, గొండ ప్రసాద్, సందీప్, ప్రసాద్, మిరియాల ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని గూడ్స్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధక్షుడిగా రెడ్డి పర్శరాములు, ఉపాధ్యక్షుడిగా కందికట్ల సాయి, ప్రధాన కార్యదర్శి రంగు బాలరాజు, కోశాధికారి బొద్దుల గణేశ్, సహాయ కార్యదర్శి గౌరవేణి రాజు ఏకగ్రీవమయ్యారు. కార్యక్రమంలో సభ్యులు మధుకర్ రెడ్డి, శివాజీ, బాలకృష్ణ, పర్శరాములు, రాజలింగం, విజయ్, ప్రశాంత్, అంజయ్య, సందీప్, బాలు, నర్సింహులు, వినయ్, విష్ణుప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్డుపై కాలువలు పూడ్చివేత



ఇల్లంతకుంట : మండలం నుంచి కరీంనగర్ వెళ్లే ప్రధాన రోడ్డులో పొత్తూరు వరకు ఉన్న రోడ్డు మధ్య కాలువలను రోడ్లు భవనాల శాఖల అధికారులు తారుతో పూడ్చివేశారు. వంతడుపుల నుంచి పొత్తూరు వరకు రోడ్డుపై రైతులు అవతలి వైపు ఉన్న పంటల పొలాలకు నీరందించేందుకు కాలువల మాదిరిగా తవ్వారు. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురువుతున్నారు. 'సాక్షి'లో మూడు నెలలక్రితం కథనం మంజూరుకాగా కాలువలను తారుతో పూడ్చివేశారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



బోయినపల్లి: మండలస్థాయి క్రీడాపోటీలు ప్రారంభిస్తున్న జెడ్పీ సీఈవో



గంభీరావుపేట: కబడ్డీ ఆడుతున్న క్రీడాకారిణులు

బోయినపల్లి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జెడ్పీ సీఈఓ ఎస్.వినోద్ పేర్కొన్నారు. మండలంలోని నర్సింగాపూర్ హైస్కూల్‌లో సీఎం కప్–2024 మండలస్థాయి క్రీడా పోటీలను మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భీమ జయశీల, ఎంఈఓ శ్రవణ్‌కుమార్, ఎంపీఓ శ్రీధర్, డీసీఎమ్మెస్ డైరెక్టర్ ముదుగంటి సురేందర్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: క్రీడాలతో యువతలో ఐక్యత, స్నేహ భావం పెంపొందుతుందని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎల్లా బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని నామాపూర్ హైస్కూల్‌లో సీఎం కప్ మండలస్థాయి పోటీలు నిర్వహించారు. తహసీల్దార్ సురేశ్, ఎంపీడీవో బీరయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలస్థాయి సీఎం కప్ పోటీల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో పలువురు విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. కబడ్డీ (బాలుర విభాగం) పోటీల్లో లింగన్నపేట, గోరింటాల జట్లు, బాలికల విభాగంలో నర్మాల, కొత్తపల్లి జట్లు ప్రతిభ కనబర్చాయి. వాలీబాల్(బాలుర)పోటీల్లో కొత్తపల్లి, మల్లారెడ్డిపేట, బాలికల విభాగంలో కొత్తపల్లి, నర్మాల జట్లు ప్రతిభచూపాయి.

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండల స్థాయి సీఎం కప్ క్రీడలు నూకలమర్రిలో ప్రారంభమయ్యాయి. మొదటిరోజు హన్మాజిపేట కబడ్డీ, ఖోఖో పోటీల్లో ప్రథమ స్థానం గెలుచుకున్నారు. నూకలమర్రి క్రీడాకారులు ద్వితీయ స్థానంలో గెలుపొందారు. లింగంపల్లి, హన్మాజిపేట, చెక్కపల్లి, నూకలమర్రి గ్రామాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల హెడ్ మాస్టర్లు, ఎంపీడీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : మండలంలోని గాలిపెల్లిలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మహిళలు రహీంఖాన్‌పేట నుంచి ఒకే జట్టు రావడంతో వారిని ప్రథమ స్థానంలో గెలుపొందినట్లు ప్రకటించారు. పురుషుల విభాగంలో గాలిపెల్లి ప్రథమ స్థానం, వంతడుపుల ద్వితీయ స్థానంలో నిలిచింది.

కోనరావుపేట: మండలకేంద్రంలో మొదటి రోజు పోటీల్లో భాగంగా కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు 11, 12 తేదీల్లోనూ కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, తహసీల్దార్ విజయప్రకాశ్ రావు, ఎంపీడీవో శంకర్‌రెడ్డి, ఎంఈవో మురళినాయక్, ఏపీవో మంచికట్ల శ్రీనివాస్, ఆర్‌ఐ రాజశేఖర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని, గెలుపోటములను సమానంగా తీసుకోవాలని రాచర్లబొప్పాపూర్ ఏఎంసీ చైర్మన్ సాబేరబేగం అన్నారు. మండలకేంద్రంలోని పల్లె ప్రకృతివనంలో సీఎం కప్ పోటీలు ప్రారంభించారు. మొదటి రోజు ఖోఖోలో 16 జట్లు, వాలీబాల్‌లో 17 జట్లు, కబడ్డీలో 12 జట్లు పాల్గొన్నాయి. జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి సీఎం కప్ పోటీలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారయణ గౌడ్, ఏఎంసీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఎంపీడీవో కే.లక్ష్మీనారాయణ, ఎంపీవో మీర్జా బేగ్, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, క్రీడాకారులు పాల్గొన్నారు.

హామీలు అమలుచేయాలి



మాట్లాడుతున్న రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట: కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలుచేయాలని బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహం చేతిలో బతుకమ్మ, నెత్తిన కిరీటం, మాయంచేసి చేతిగుర్తు ఉన్న కాంగ్రెస్ తల్లిగా మార్చారని విమర్శించారు. మండలరైతులకు అనంతగిరి జలాశయం నీటిని మల్లన్నసాగర్ నుంచి నీరందించాలన్నారు. మండలకేంద్రంలో 50 పడకల ఆస్పత్రి నిర్మాణం, జిల్లెల్ల నుంచి ఇల్లంతకుంటకు డబుల్ రోడ్డు నిర్మాణం, కిష్టాపూర్ నుంచి ఇల్లంతకుంటకు ఫోర్ వే రోడ్డు నిర్మాణం పనులు, ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య యాదవ్, మాజీ సర్పంచ్ ఉడతల వెంకటేశం, కేవీయస్ రెడ్డి, బొల్లం వెంకటేశం, ఎండీ సాదుల్, తదితరులు పాల్గొన్నారు.

సమయానికి బస్సులు నడపాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సిరిసిల్లటౌన్: విద్యాసంస్థల సమయాలకు అనుకూలంగా బస్సులు నడపాలని ఎస్‌ఎఫ్‌ఐ ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ కోరారు. మంగళవారం సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్‌రావుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ముస్తాబాద్ మండలం నామాపూర్ మోడల్ స్కూల్‌కు సాయంత్రం సమయంలో బస్సులు సకాలంలో రావడం లేదన్నారు. విద్యార్థులను చూసి కొందరు బస్సులు ఆపకుండా వెళ్లిపోతున్నారని తెలిపారు. విద్యార్థులకు బస్సు పాసులు ఉన్నా ఆపకపోవడం ఎంటని ప్రశ్నించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న రంజిత్

కోనరావుపేట: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఏఐఎస్‌ఎఫ్‌జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్‌ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలన్నారు. బస్సులు సమయానికి రాక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే అదనపు బస్సులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. మండల నాయకులు జశ్వంత్ ,ఈశ్వర్, చేతన్, విష్ణు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● దాతలు భాగస్వాములుకావాలి

సిరిసిల్లటౌన్: పేదలకు మున్సిపల్ ఆధ్వర్యంలో రూ. 5కు అందిస్తున్న అన్నపూర్ణ భోజనంలో దాతలు కూడా భాగస్వామ్యం కావాలని కమిషనర్ దుబ్బాక లావణ్య ఒక ప్రకటనలో కోరారు. ప్రజలు పుట్టినరోజులు, పెళ్లిరోజులు, పెద్దలపేరుతో చేసే అన్నదానాలకు మున్సిపల్‌కు విరాళం అందించవచ్చన్నారు. దాతల పేర్లతో వారి కుటుంబ సభ్యులు అన్నపూర్ణ క్యాంటిన్‌లో పేదలకు వడ్డించే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని దాతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

● రమేశ్‌బాబుపై దేశద్రోహం కేసు పెట్టాలి

వేములవాడ : జర్మనీ పౌరసత్వం కలిగి ఉండి, నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన మాజీ ఎమ్మెల్యే రమేశ్‌బాబుపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుర్ర రవితేజగౌడ్ మంగళవారం డిమాండ్ చేశారు. తప్పుడు అఫిడవిట్‌లు సమర్పించి ఎన్నికల్లో పోటీ చేసిన రమేశ్‌బాబుపై భారత ఎన్నికల కమిషన్ అనర్హత ప్రకటించాలన్నారు. ఎమ్మెల్యేగా కొనసాగిన కాలానికి సంబంధించి ఆయన పొందిన జీతం, అనుభవించిన సౌకర్యాలకు సంబంధించి ఖర్చులను వడ్డీతో సహా వసూలు చేయాలన్నారు. సీపీఐ రాష్ట్ర నాయకుడు ఎరవెల్లి నాగరాజు, డీసీసీ లీగల్‌సెల్ చైర్మన్ ఇరుకుల అశ్విన్, వైస్‌చైర్మన్ వెంకట్‌రెడ్డి, కన్వీనర్లు బుర్ర వివేక్, జెట్టి శేఖర్, శశి, మహేశ్, కె.నరేశ్, తదితరులున్నారు.

● ఎల్‌వోసీ అందజేత

గంభీరావుపేట: మండలంలోని నాగంపేటకు చెందిన నర్ర బాల్‌రెడ్డికి రూ.లక్ష పదివేల ఎల్‌వోసీ చెక్కును మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అరుట్ల అంజిరెడ్డి అందించారు. ఎల్‌వోసీ మంజూరుకు కృషి చేసిన నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

● 41వ సారి రక్తదానం

సిరిసిల్లటౌన్: జిల్లాకేంద్రంలోని ఓ హాస్పిటల్‌లో రజిత అనే మహిళకు ఓ పాజిటివ్ బ్లడ్ అవసరముండగా వాత్సల్య ఫౌండేషన్ సభ్యుడు గొట్టం రాజు రక్తదానం చేశాడు. రాజును ఫౌండేషన్ ప్రతినిధి బ్లోకనకరాజు, తదితరులు అభినందించారు.

● నియామకం

వేములవాడ అర్బన్: వేములవాడ మండలం రుద్రవరంకు చెందిన కాసర్ల అరుణ్ కుమార్ బీసీ జాతీయ సంక్షేమ సంఘం జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఈ మేరకు ఆయనకు నియామకపత్రం అందించారు.

● సన్మానం

బోయినపల్లి: యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన మండలంలోని రత్నంపేట గ్రామానికి చెందిన డాక్టర్ కొడగాని వెంకటేశ్‌ను మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ డైరెక్టర్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్, వీసీ. వినోద్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

● వాహనాల తనిఖీ

ఇల్లంతకుంట: మండలంలోని పొత్తూరులో పోలీసులు మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. నంబర్ ప్లేట్ లేని వాహనాలకు జరిమానా విధించినట్లు తెలిపారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శ్రీకాంత్ ఉన్నారు.

● సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్ గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కులను మంగళవారం పలువురికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎస్‌కే సాహెబ్ మాట్లాడుతూ.. ఆపద సమయంలో సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంగా మారిందన్నారు.

రెండో రోజు రిలేదీక్షలు

సిరిసిల్లటౌన్: రాష్ట్రంలో ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య అందించాలని ధర్మసమాజ్ పార్టీ కన్వీనర్ ఎడపెల్లి బాబు డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో రెండోరోజు రిలే దీక్షలు చేపట్టగా ఆయన మాట్లాడారు. ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలని, ప్రతి గ్రామంలో ఆధునిక హాస్పిటల్ నిర్మించాలని, నిరుపేద రైతులకు సాగునీటి సౌకర్యంతో ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లుని నిర్మించి ఇవ్వాలన్నారు. దీక్షల్లో జిల్లా కమిటీ సభ్యులు ఉల్లెందుల అరుణ్, పరమేశ్వరి, భీమ్ కీర్తన, ప్రకాశ్, విక్రమ్, గోవర్దన్, సురేశ్, మధు, అమర్, మహేశ్, సంజీవ్, ప్రవీణ్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతలు హద్దులు మీరొద్దు



మాట్లాడుతున్న మనోజ్‌కుమార్

సిరిసిల్లటౌన్: జిల్లాలో ఇప్పటి వరకు స్నేహపూరిత రాజకీయం నడుస్తుందని, కొందరు కాంగ్రెస్ నేతలు మాత్రం హద్దులు మీరి ప్రవర్తిస్తున్నారని బీఆర్‌ఎస్‌యూత్ వింగ్ పట్టణ అధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్ అన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. కాంగ్రెస్‌కు చెందిన ఓ నేత బీఆర్‌ఎస్ నేతల వ్యక్తిగత విషయాలతో రాజకీయం చేయడం సరికాదన్నారు. ఇకనైనా కాంగ్రెస్ నేతలు స్నేహపూరిత రాజకీయాన్ని విషపూరితం చేయకుండా ఉండాలని సూచించారు. నాయకులు వరుణ్‌కుమార్, రాజు, ఎండీ మునీర్, సయ్యద్‌షాదప్, సాయి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు



సిరిసిల్లటౌన్: దశాబ్దకాల పోరులో అంతిమంగా న్యాయమే గెలిచిందని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు పౌరసత్వంపై కోర్టులో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పోరాడుతుండగా, హైకోర్టు తీర్పునిచ్చిన సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, టీపీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, సూర దేవరాజు, గడ్డం నర్సయ్య, ప్రసాద్, జగన్, ఆడెపు చంద్రకళ, కత్తెర దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

కుంగ్‌ఫూ పోటీల్లో ప్రతిభ

సిరిసిల్లకల్చరల్: రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ పోటీల్లో జిల్లాకు చెందిన పలువురు చిన్నారులు ప్రతిభ చాటి వెండి, బంగారు పతకాలు సాధించారు. స్పార్క్ కుంగ్‌ఫూ అకాడమీ నిర్వాహకుడు మాస్టర్ వడ్నాల శ్రీనివాస్ సారథ్యంలో పలువురు జిల్లాకు చెందిన విద్యార్థులు మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబర్చారు. చోడిబోయిన లోకేశ్ శ్రీరాంభట్ల సాయిసాత్విక్, కంచర్ల అశ్విత్, పూర్విక, మెతుకు మన్విత, సుద్దాల తనుశ్రీ, కర్నె యుతిక, అన్నల్‌దాస్ లక్ష్మీప్రసన్న, గౌతమ్ గౌరవ్, ఎల్లె హరిహర ఐల హిమాన్షు, జంగిటి అక్షిత్, గట్టు రుత్విక్, కూస రిత్విక్, కొండ శ్రీరామ్, గౌతమ్ ఆనంద్ తోటేడి రిషేంద్రవర్ధన్ బంగారు పతకాలు సాధించగా, ఎండీ అయాన్, కంచర్ల శ్రీనిక, పొన్ను నిఖిలేశ్వర్, జింక గణేశ్ వెండి పతకాలు సాధించారు. ఎల్లె ప్రణవి కాంస్య పతకం సాధించినట్లు మాస్టర్ తెలిపారు. చిన్నారులను మాస్టర్లు హమీద్, రాజేశం, యాకుబ్, కోటి, పాఠశాల నిర్వాహకులు శ్యామ్, రమేశ్, రాణి, రాజ్‌కుమార్‌లు అభినందించారు.

మారిన అధికారుల పేర్లు !

సాక్షి స్పందన

బోయినపల్లి: గ్రామ స్థాయి అధికారులు బదిలీ అయి నెలలు గడుస్తున్నా బోయినపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గతంలో ఏర్పాటు చేసిన గ్రామ స్థాయి అధికారుల బోర్డును అలాగే కొనసాగిస్తున్నారు. ఈ విషయంపై సాక్షిలో మంగళవారం ప్రచురితమైన కథనానికి బోయినపల్లి పంచాయతీ కార్యదర్శి రాజేందర్ స్పందించారు. గ్రామపంచాయతీలో ఉన్న గ్రామస్థాయి అధికారుల బోర్డులో బదిలీ అయిన అధికారుల పేర్లు తొలగించి వారి స్థానంలో నూతనంగా అధికారుల పేర్లు, సెల్ నంబర్లు రాయించారు.



వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

'ఆశాకార్యకర్తల అరెస్టు అమానుషం'



కోనరావుపేట: మాట్లాడుతున్న ఎల్లారెడ్డి



వేములవాడ: ఆశా కార్యకర్తలకు మద్దతు తెలుపుతున్న సీపీఎం నాయకులు

కోనరావుపేట: ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడం అమానుషమని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. కోనరావుపేటలో అరెస్ట్ అయిన ఆశాకార్యకర్తలకు మంగళవారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆశాకార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించిన సందర్భంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరిస్తారని ఆశించినా గత ప్రభుత్వ విధానాలనే అవలంబిస్తూ అరెస్టుల పరంపర కొనసాగిస్తుందన్నారు. ఇప్పటికైనా ఉద్యోగ భద్రత కల్పించాలని, అరెస్టు చేసినవారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వేములవాడ: చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆశా కార్యకర్తలను వేములవాడ పోలీసులు ముందస్తు అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. సీపీఎం నాయకులు ముక్తికాంత్ అశోక్ ఆధ్వర్యంలో నాయకులు సంఘీభావం ప్రకటించారు.

బోయినపల్లి: హైదరాబాద్‌లో జరిగే ధర్నాకు తరలివెళ్తున్న సీఐటీయూ నాయకులు, ఆశా కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అక్రమమని సీఐటీయూ నాయకుడు గురజాల శ్రీధర్ పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలు చంద్రకళ, లలిత, అనిత, సరళ, శాంత, స్వప్న, గంగ, కల్పన, హిమబిందు, అరుణ తదితరులు ఉన్నారు.

తంగళ్లపల్లి: చలో అంసెంబ్లీకి తరలివెళ్తున్న ఆశా కార్యకర్తలను జిల్లెల్ల సరిహద్దులో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వాహనాలను తనిఖీచేసి ఆశా కార్యకర్తలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ముస్తాబాద్: చలో హైదరాబాద్‌కు తరలివెళ్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలో ఆశాకార్యకర్తలను అరెస్టుచేశారు. ఆశాకార్యకర్తలు అనిత, సువర్ణ, మునవా, సరిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పంచామృతాభిషేకం



తెలంగాణ తల్లి విగ్రహానికి పంచామృతాభిషేకం చేస్తున్న రవీందర్‌రావు, తదితరులు



ఎల్లారెడ్డిపేటలో క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సిరిసిల్లటౌన్: రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి రూపాన్ని మార్చి విగ్రహ ఏర్పాటును బీఆర్‌ఎస్ పార్టీ వ్యతిరేకించింది. ఈమేరకు నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక కొత్తబస్టాండులోని తెలంగాణ తల్లి విగ్రహానికి పంచామృతాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించకుండా ఇష్టానుసారంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించిందన్నారు. బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, గ్రంథాలయ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తల్లికి అవమానం జరిగిందని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వరుస కృష్ణహరి అన్నారు. మండలంలోని నారాయణపూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు అందె సుభాశ్, నరసింహారెడ్డి, మోహన్ కుమార్, శ్రీనివాస్, మాజిద్, ప్రభాకర్‌రెడ్డి, దేవరాజు, ఎడ్ల సందీప్, శివరామకృష్ణ పాల్గొన్నారు.


బస్టాండ్‌లో కుర్చీల ఏర్పాటు



పరిశీలిస్తున్న డీఎం ప్రకాశ్‌రావు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో వసతుల కల్పనకు ఆర్టీసీ అధికారులు స్పందించారు. 'సాక్షి'లో ప్రచురితమైన వరుస కథనాలకు సిరిసిల్ల డీఎం ప్రకాశ్‌రావు స్పందించారు. మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ప్రయాణికులు కనీసం కూర్చునేందుకు కుర్చీలు లేవని కథనం ప్రచురితం కాగా.. ప్రయాణికులు కూర్చునేందుకు కుర్చీలు వేయించారు. డీఎం మాట్లాడుతూ బస్టాండ్‌లో వాహనాల పార్కింగ్ కోసం టెండర్ నోటిఫికేషన్ వేస్తామన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతోపాటు కంట్రోలర్‌ను నియమిస్తామన్నారు. సేఫ్టీ ఆఫీసర్ నాయక్, పీఆర్వో మల్లేశం ఉన్నారు.

సన్మానం



వేములవాడ : వేములవాడ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రొండి రాజు, వైస్‌చైర్మన్ కనికరపు రాకేశ్, డైరెక్టర్లు దైతకుమార్, వస్తాద్ కృష్ణ, రాగిరి నాగరాజు, సాబీర్, చెరుకు శంకర్, సల్మాన్‌రెడ్డిని ఏఎంసీ మాజీ డైరెక్టర్ పీర్ మహ్మద్ మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కోయినేని శ్రీనివాస్, తోట రాజు, వలి మహమ్మద్, కోయినేని బాలయ్య, పోతుగంటి వెంకన్న తదితరులున్నారు.